రాగం :    తాళం :    గానం :
రచన : ఆచార్య తిరుమల    సంగీతం : కె. రామాచారి

# 85. నీ మది

ప ॥ నీ మది పాడిన తీయని పాటకు పులకించెను నా హృదయం
ఆమనిలో దరజేరిన తుమ్మెద పలికించిందీ గానం ॥ నీ మది ॥

చ ॥ 1 వలపై సాగే కన్నె వాగులో కలకల నవ్వెను కోరికలే
కోరిన కన్నెను చూసియాడు రాయంచలుకావే తారాకాంతులు ॥ నీ మది ॥

చ ॥ 2 కలల కడలిలో ప్రణయ నావలో పయనింతము ఏకాంత సీమకు
ఏకాంతములో పూల డోల లాలింతము అలిగిన మన్మథమూర్తిని
ఇరువుర మొకటై జీవితమంతా నిలిచి పోదమిలాగే ॥ నీ మది ॥